క్లుప్తంగా

ఎరువులను తయారు చేయాలి



రాజంపేట : కంపోస్టు షెడ్ లలో ఎరువుల తయారీని చేపట్టాలని డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజంపేట మండలంలోని కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలోని కంపోస్టు షెడ్, సెగ్రిగేషన్ పనులను పరిశీలించి జీపీ కార్యదర్శులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీవో రఘురాం పంచాయతీ కార్యదర్శులు శ్రీజ, వసంత పాల్గొన్నారు.

పంచాయతీ ఆస్తులను కాపాడాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీవో రాము పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కార్యదర్శులదేనన్నారు. ఇంటి పన్నుల వసూలు, డిమాండ్ రిజిస్టర్, యాప్ వర్క్ బుక్, పాంపాండ్ వంటి రికార్డులు అన్ని అప్ డేట్‌చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు రాజేశ్, నవీన్, మానస, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటాం



కామారెడ్డి అర్బన్ : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కావేటి వేణుగోపాల్ అన్నారు. టీపీటీఎఫ్ దశమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా శాఖ వద్ద జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పదేళ్లుగా ప్రత్యేక తెలంగాణలో పరిష్కారం కాని టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షురాలు కే.నళిని, జిల్లా కార్యదర్శి నరేందర్, సీనియర్ ప్రతినిధులు కే.శ్రీనివాస్ తదితరులున్నారు.

పంటల సాగుపై అవగాహన



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచలో వానాకాలం పంటల సాగుపైన బుధవారం క్లస్టర్ల ఏఈవో మధుసూదన్ రైతులకు అవగాహన కల్పించారు. పంటల సాగుకు ముందుగా విత్తనాల ఎంపిక విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

గుండ్ల చెరువు పరిశీలన



దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని గుండ్ల చెరువును ఇరిగేషన్ ఈఈ పోచమల్లు బుధవారం పరిశీలించారు. చెరువు అలుగులు చెడిపోయినందున మరమ్మతుల విషయమై గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం ప్రతినిధులు జెడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. గుండ్ల చెరువు మరమ్మతుల విషయమై జెడ్పీటీసీ ఇరిగేషన్ ఈఈ దృష్టికి తీసుకురాగా ఇరిగేషన్ ఈఈ పోచమల్లు, డీఈ అర్చన చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. గుండ్ల చెరువుతోపాటు మండలంలోని ఇతర చెరువులు, కుంటలను పరిశీలించి అవసరమైన మరమ్మతులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలని జెడ్పీటీసీ తిరుమల్ గౌడ్ ఈఈ దృష్టికి తీసుకువచ్చారు. సత్వరమే పనులు చేపడ్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ బాలకృష్ణ, మత్స్య సహకార సంఘం సభ్యులు పున్న రాములు, దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం తదితరులున్నారు.

'మంత్రి పదవి ఇవ్వాలి'

బిచ్కుంద(జుక్కల్) : జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును మంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రుసెగాం భూమయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా మంత్రి పదవి రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెండి యాదవ్, మారొతి, రవిందర్ తదితరులున్నారు.

విత్తనాల కోసం బారులు



రాజంపేటలో రైతులకు విత్తనాలను అందజేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి



తాడ్వాయిలో జీలుగ విత్తనాల కోసం క్యూలో నిలుచున్న రైతులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : పెద్ద జనుము, జీలుగ విత్తనాల కోసం గ్రామాల నుంచి రైతులు మండల కేంద్రానికి భారీ సంఖ్యలో తరలి వచ్చారు. చివరికి విత్తనాలు సరిపడా రాకపోవడంతో నిరాశతో రైతులు వెనుదిరిగారు. తాడ్వాయి మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయం, మండలంలోని దేమికలాన్ సింగిల్‌విండో కార్యాలయం, తాడ్వాయిలోని ఆగ్రోస్ రైతు కేంద్రంలో బుధవారం పెద్దజనుము, పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై పంపిణీ చేశారు. రైతులు ఉదయం 4 గంటల నుంచే క్యూలో నిలబడ్డారు. ఉదయం నుంచి బారులు తీరినప్పటికి 50శాతం మంది రైతులకు విత్తనాలు దొరకకపోవడంతో నిరాశతో వారు వెనుదిరిగారు. ఈ సందర్భంగా ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ మండలానికి 225 సంచులు మాత్రమే వచ్చాయని, మరిన్ని విత్తనాల బస్తాల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఖరీఫ్ సీజన్ రాకముందే విత్తనాలను తెప్పించాలని రైతులు కోరారు.

రైతులు సంయమనం పాటించాలి

రాజంపేట : రైతులు విత్తనాల పంపిణీ కేంద్రాల వద్ద సంయమనం పాటించి పెద్ద జనుము, జీలుగా విత్తనాలను పొందాలని జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం రాజంపేట సొసైటీ పరిధిలో పెద్దజనుము విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజంపేట సొసైటీ పరిధిలో 30 క్వింటాళ్ల పెద్ద జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తమ ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ అందజేసి విత్తనాలను పొందాలన్నారు. గత శనివారం 100 క్వింటాళ్ల జిల్లా విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,675 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు, 585 క్వింటాళ్ల పెద్దజనుము విత్తనాల పంపిణీని 80 సెంటర్ల ద్వారా చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుప్రజ్యోతి, ఏఈవో శ్రీకాంత్, సొసైటీ సీఈవో వెంకటేశ్వర శర్మ, రైతులు పాల్గొన్నారు.



అంతంపల్లి సింగిల్‌విండో వద్ద..

భిక్కనూరులో..

భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జీలుగ విత్తనాల కోసం రైతుల క్యూ కట్టారు. బుధవారం వేకువజాము నుంచే తిప్పాపూర్, అంతంపల్లి గ్రామాల్లో సింగిల్‌విండోల వద్ద జీలుగ, పచ్చి రొట్టి విత్తనాల కోసం క్యూలో నిల్చుని విత్తనాలకు కొనుగోలు చేశారు. విత్తనాల కోసం క్యూలో నిల్చుండటం పట్ల రైతులు తీవ్ర అసహనానికి గురయ్యారు.

విత్తనాలు, ఎరువుల దుకాణాలు తనిఖీ



జిల్లా కేంద్రంలోని దుకాణాల్లో తనిఖీ చేస్తున్న ఏవో

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని విత్తనాల దుకాణాల్లో వ్యవసాయశాఖ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. కామారెడ్డి వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రావు విత్తనాలను, మందులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. రికార్డులను పరిశీలించారు. రైతులను రశీదులు అందించాలన్నారు.



లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తనిఖీ చేశారు. దుకాణ యజమానులు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణ యజమానుల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.

వైస్ ఎంపీపీకి సన్మానం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట వైస్ ఎంపీపీగా ఎన్నికైన టేకులపల్లి వినీతను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైస్ ఎంపీపీగా గెలుపొందిన వినీతతో పాటు ఎంపీటీసీలను మాజీ ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిద్దయ్య, బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, కృష్ణ, యాదగిరి తదితరులున్నారు.

సమయపాలన పాటించాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ప్రతిఒక్కరూ సమయపాలన పాటించాలని ఆర్డీవో రాథోడ్ రమేశ్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. సర్వేయర్ రమేశ్ సమయపాలన పాటించకుండా, రికార్డు మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడంతో ఆయన పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు అందించాలని వినతి



మద్నూర్(జుక్కల్) : జీపీ కార్మికులకు వేతనాలు అందించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో బుధవారం కార్మికులు అందరు కలిసి కార్యదర్శి సందీప్‌కు వినతి పత్రం అందించారు. కార్మికులందరికి జీతాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మణ్, ఖండు, సాయిలు తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ముగిసిన వాస్తు హోమ పూజలు



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వరాలయంలో వాస్తు హోమ పూజలు బుధవారం ఘనంగా ముగిశాయి. హైకోర్టు న్యాయవాది పెద్దబచ్చగారి రాంరెడ్డి-క్రిష్ణకుమారి దంపతుల సహకారంతో ఉడిపి వేద పండితులు 9 రోజులుగా పలు పూజ కార్యక్రమాలను నిర్వమించారు. వేదపండితులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయంలో వాస్తు దోషాలు కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం హైకోర్టు న్యాయవాది పెద్దబచ్చగారి రాంరెడ్డి-కృష్ణకుమారి దంపతులు సహకరాంతో ఈ వాస్తు హోమ పూజలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ లింబాద్రి, మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, తులసీ మహిపాల్‌రెడ్డి, తున్కి వేణు, మాజీ ఎంపీపీ బల్యాల రేఖ సుదర్శన్, భక్త కమిటీ ప్రతినిధులు, కల్లూరి సిద్ధరాములు తదితరులున్నారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవం..



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నృసింహస్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాబోధకి, శాంతి పాఠం, ద్వారతోరణ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు,సిబ్బంది, అర్చకులు,గ్రామస్తులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



భాగిర్తిపల్లిలో జీపీ రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో

భిక్కనూరు : జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణ యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపట్టి నీటి ఎద్దడి లేకుండా చేశామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన భిక్కనూరు మండలం భాగిర్తిపల్లి జీపీ కార్యాలయానికి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిక్కనూరు మండలంలోని 42 పాఠశాలల్లో మరమ్మతులకు కలెక్టరు నిధులిచ్చారని, జూన్ 10వ తేదీలోగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, జీపీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కోనాపూర్‌లో మినీ ట్యాంకుల ఏర్పాటు

బాన్సువాడ రూరల్ : మండలంలోని కోనాపూర్ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి అధికారులు పరిష్కారం చూపారు. పలు కాలనీల్లో సింగిల్‌ఫేజ్ మోటార్ల వద్ద మినీ ట్యాంకులు అమర్చి బుధవారం ప్రారంభించారు. జీపీ కార్యదర్శి భరత్‌కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట రమణారావు, నాయకులు గాండ్ల బాగయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న జీపీ కార్యదర్శి

నాయకులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ నర్సింలు

ఎల్లారెడ్డి: ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించిన నాయకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డి వైస్ ఎంపీపీ నర్సింలు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎల్లారెడ్డిలో పలువురు నాయకులు ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గత నెలలో నిర్వహించిన సిబ్బంది సమావేశంలో హాజరుకావడం ఏమిటని ప్రశ్నించారు. ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో నాయకులు సమావేశానికి హాజరుకావడం సరికాదన్నారు. కొంతమంది నాయకులు ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిని వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేసే పార్ట్‌టైం సిబ్బందిలో కొంత మంది నుంచి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేస్తామని చెప్పి రూ. వేలల్లో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే సదరు నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్, బీఆర్ఎస్ నాయకులు రాజు, అరవింద్, సురేందర్ తదితరులున్నారు.

ఇసుక లారీలపై ఫిర్యాదు



బిచ్కుంద(జుక్కల్) : కుర్లా, బీర్కూర్ కార్వరీ నుంచి అక్రమ ఇసుక లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్తున్నాయని, బిచ్కుంద మండల కేంద్రం మీదుగా వెళ్లకుండా ఆపాలని బుధవారం బీజేపీ, బీజేవైఎం నాయకులు తహసీల్దార్ సురేశ్, ఎస్సై మోహన్‌రెడ్డిని ఫిర్యాదు చేశారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా రోజుకు వందల లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు, గంగారాజ్, సంతోష్, మొగులుగొండ, రమేష్ పాల్గొన్నారు.

కంపోస్ట్ షెడ్‌లను వినియోగించాలి



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని ఖద్‌గాం, శెట్లూర్, మెక్కా, హజ్గుల్, వాజిద్‌నగర్, గోపన్‌పల్లి జీపీలను బుధవారం ఎంపీవో మహబూబ్ సందర్శించి రికార్డులు పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కంపోస్ట్ షెడ్, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతివనం, వన నర్సరీలు పరిశీలించారు. వైకుంఠధామాలు, ప్రకృతివనంలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయాలన్నారు.

కోఆప్షన్ మెంబర్‌గా బాబుమియా ఎన్నిక



బాబుమియాకు ఎన్నిక పత్రాన్ని ఇస్తున్న అధికారులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్‌గా కరడ్‌పల్లికి చెందిన బాబుమియా(కాంగ్రెస్)ను ఎన్నుకున్నారు. కొన్ని రోజుల క్రితం కోఆప్షన్ మెంబరుగా కొనసాగిన ఇంతియాజ్ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రిటర్నింగ్ అధికారిని భాగ్యలక్ష్మి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కరడ్‌పల్లికి చెందినమహ్మద్ బాబుమియా నామినేషన్ వేయగా, బీఆర్ఎస్ నుంచి బ్రాహ్మణ పల్లికి చెందిన అహమద్ నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో 9 మంది ఎంపీటీసీలు పాల్గొన్నారు. మండలంలో 9 మంది ఎంపీటీసీలకు గాను అందులో ఐదుగురు కాంగ్రెస్ పార్టీ, ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ, ఇద్దరు బిజెపిపార్టీకి చెందిన వారు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన అహమద్ ఉపసంహరించుకోగా బాబామియా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రిటర్నింగ్ అధికారిణి భాగ్యలక్ష్మి బాబుమియా గెలుపు పత్రాన్ని అందజేశారు. ఎంపీడీవో సాజీద్ అలీ, సీనియర్ అసిస్టెంటు హన్మాండ్లు, ఎంపీపీ కొడి రవి, వైస్ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

హోరాహోరీగా కుస్తీ పోటీలు





సుల్తాన్‌నగర్‌లో కుస్తీ విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు, లక్ష్మాపూర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని సుల్తాన్‌నగర్‌లో బుధవారం మల్లయోధుల కుస్తీపోటీలు హోరాహోరిగా సాగాయి. గ్రామ దేవతల ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, కుస్తీ పోటీల నిర్వాహకులు మైపాల్‌రెడ్డి, హైమద్‌ఉస్సేన్, కుర్మసాయిలు తదితరులున్నారు.

లక్ష్మాపూర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని లక్ష్మాపూర్‌లో బుధవారం కుస్తీ పోటీలను నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. వెండి కడియం గెలుపొందిన పోచయ్యకు మాజీ సర్పంచ్ రవీందర్‌గౌడ్, గ్రామ పెద్దలతో కలిసి వెండి కడియాన్ని బహూకరించారు.

కుళాయిల్లో కలుషిత నీరు



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని గాలీపూర్ జీపీలో మిషన్ భగీరథ ద్వారా రంగుమారిన, కలుషితమైన నీరు వస్తోందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. జీపీ ట్యాంకుల నంంచి ఇంటింటి కులాయిలకు రంగుమారిన కలుషిత జలాలు వస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని వారంటున్నారు. జీపీ కార్యదర్శికి, సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి మిషన్ భగీరథ ద్వారా శుద్ధ జలాలను సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పరిశుభ్రత పాటించాలి



కామారెడ్డి క్రైం : కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని మహిళా సమైక్య క్యాంటీన్‌ను బుధవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత సందర్శించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. టీ పొడర్ ను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు, పరిసరాలు తదితర అన్ని విషయాల్లోనూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. సిబ్బంది కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, ప్రతినిధులు శోభ, లక్ష్మి, సులోచన, పుష్ప, లక్ష్మి, డీపీఎం సుధాకర్, ఏపీఎం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

స.హ.చట్టం పరిరక్షణ కార్యాలయం ప్రారంభం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం దేవునిపల్లి కృష్ణప రివార్‌లో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం తెలిపారు. సమాచార హక్కుకు సంబంధి సమాచారాన్ని ఇక్కడ పొందవచ్చన్నారు.

సిద్దరామేశ్వరాలయంలో ఆడిటింగ్



భిక్కనూరు : సిద్దరామేశ్వరాలయంలో దేవాదాయశాఖ అధికారులు బుధవారం ఆడిటింగ్ నిర్వహించారు. దేవాలయానికి వచ్చి ఆదాయ వ్యయాలను పరిశీలించారు. అలాగే ఆలయంనకు సంబంధించిన భూముల వివరాలను వాటి ద్వార వస్తున్న ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ శేషు కుమార్, ఈవో శ్రీధర్, సిబ్బంది లక్ష్మన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



బాన్సువాడ : టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం బుధవారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. టీపీటీఎఫ్ జెండాను జిల్లా అధ్యక్షులు వై. సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగాగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీపీటీఎఫ్ ద్వారా ఎందరో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు కులకర్ణి శ్రీనివాస్ రావు, మచ్చేందర్, సాయిలు, ప్రమోద్‌కుమార్ తదితరులున్నారు.

రెండు సెల్‌ఫోన్ల అప్పగింత

మాచారెడ్డి : వేర్వేరుగా రెండు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు బాధితులకు మాచారెడ్డి ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బుధవారం అప్పగించారు. మండలంలోని గజ్యా నాయక్ తండాకు చెందిన వినోద్, ఇసాయిపేటకు చెందిన మేకల స్వామికి సీఈఐఆర్ ద్వార ట్రేస్ చేసి సెల్ ఫోన్లను అప్పగించినట్లు ఎస్సై వివరించారు.

రోగులకు అందుబాటులో ఉండాలి



మద్నూర్(జుక్కల్) : ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం ఆమె తనిఖీ చేశారు.వార్డులో తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది పనితీరు పై ఆమె ఆరా తీశారు. ఆస్పత్రిలో రోగుల సంఖ్య, డెలివరీలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై దృష్టి సారించాలని, ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు సరైన భోజనం పెట్టాలన్నారు. సూపరింటెండెంట్ ఆనంద్ జాదవ్ ఉన్నారు.